449	73	[illegible]	5-2	43	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
450	73	[illegible]	5-3	44	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
451	73	[illegible]	5-5	45	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
452	73	[illegible]	5-4	46	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
453	73	[illegible]	5-6	47	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
454	73	[illegible]		48	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
455	73	[illegible]	5-7	49	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
456	73	[illegible]	5-8	50	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
457	73	[illegible]	5-10	51	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
458	73	[illegible]	5-17	52	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
459	73	[illegible]	5-19	53	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
460	73	[illegible]	5-20	54	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
461	73	[illegible]	5-18	55	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
462	73	[illegible]	5-1	56	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
463	73	[illegible]	5-22	57	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
464	73	[illegible]	5-24	58	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
465	73	[illegible]	5-23	59	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
466	73	[illegible]		60	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
467	69/1,4	[illegible]	6-159	1	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
468	69/1,4	[illegible]	6-157	1	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
469	69/1,4	[illegible]	6-158	1	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
470	69/1,4	[illegible]	6-144	2	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
471	69/1,4	[illegible]	6-155	3	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
472	69/1,4	[illegible]	6-150	3	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
473	69/1,4	[illegible]	6-150	4	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
474	69/1,4	[illegible]	6-149	5	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
475	69/1,4	[illegible]	6-146/1	5	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
476	69/1,4	[illegible]	6-146/2	5	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
477	69/1,4	[illegible]	6-146/3	5	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
478	69/1,4	[illegible]	6-146/4	5	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
479	69/1,4	[illegible]	6-155	6	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
480	69/1,4	[illegible]	6-157	7	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
481	69/1,4	[illegible]	6-151	8	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
482	69/1,4	[illegible]	6-145	9	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
483	69/1,4	[illegible]	--	10	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
484	69/1,4	[illegible]	6-147	11	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
485	69/1,4	[illegible]	6-148	12	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
486	69/1,4	[illegible]	2-293/1	13	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
487	69/1,4	[illegible]	6-145	14	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
488	69/1,4	[illegible]	6-141	15	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
489	69/1,4	[illegible]	6-129	19	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
490	69/1,4	[illegible]	6-137	20	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
491	69/1,4	[illegible]	6-135	21	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
492	69/1,4	[illegible]	6-134	21	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
493	69/1,4	[illegible]	6-136	22	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
494	69/1,4	[illegible]	6-131	23	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
495	69/1,4	[illegible]	6-130	24	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
496	69/1,4	[illegible]	6-130	25	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
497	69/1,4	[illegible]	6-133	26	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
498	69/1,4	[illegible]	6-132	26	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
499	69/1,4	[illegible]	6-125	27	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
500	69/1,4	[illegible]	6-127	28	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
501	69/1,4	[illegible]	6-127	28	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
502	69/1,4	[illegible]	6-195	29	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
503	69/1,4	[illegible]	6-129	30	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
504	69/1,4	[illegible]	6-125	31	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
505	69/1,4	[illegible]	6-186	32	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
506	69/1,4	[illegible]	6-118	33	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
507	69/1,4	[illegible]	6-116	34	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
508	69/1,4	[illegible]	6-202	35	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
509	69/1,4	[illegible]	6-204	36	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
510	69/1,4	[illegible]	6-110	37	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
511	69/1,4	[illegible]	6-120	38	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
512	69/1,4	[illegible]	6-121	39	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
513	69/1,4	[illegible]		40	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
514	69/1,4	[illegible]	6-114	41	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
515	69/1,4	[illegible]	6-115	42	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
516	69/1,4	[illegible]	6-113	43	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
517	69/1,4	[illegible]	6-112	43	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
518	69/1,4	[illegible]	6-122	44	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
519	69/1,4	[illegible]		45	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
520	69/1,4	[illegible]		46	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
521	69/1,4	[illegible]	6-124	47	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
522	69/1,4	[illegible]	6-123	48	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
523	69/1,4	[illegible]		49	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
524	69/1,4	Indus	7-66	50	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
525	69/1,4	Indus	7-161	51	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
526	69/1,4	Indus	6-110	52	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
527	69/1,4	Indus	6-109	53	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
528	69/1,4	Indus		54	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
529	69/1,4	Indus	2-277/1	55	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
530	68	[illegible]	5-107	1	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
531	68	[illegible]	5-104	2	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
532	68	[illegible]	6-203	3	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
533	68	[illegible]	5-64	4	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
534	68	[illegible]	5-105	5	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
535	68	[illegible]	5-65	6	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
536	68	[illegible]	5-67	6	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
537	68	[illegible]	5-69	6	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
538	68	[illegible]	5-63	7	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
539	68	[illegible]	5-101	8	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
540	68	[illegible]	6-103	8A	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
541	68	[illegible]	5-102	9	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

(మిగతా VIవ పేజీలో)

V వ పేజీ తరువాయి)

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]				[illegible]
						[illegible]	[illegible]	[illegible]	[illegible]	
1	2	3	4	5	6	7	8	9	10	11
542	68	[illegible]	5-100	10	[illegible]	11	దారి	దారి	18	[illegible]
543	68	[illegible]	5-81	11	[illegible]	దారి	10	దారి	19	[illegible]
544	68	[illegible]	5-87	12	[illegible]	12	ఖాళీ స్థలం	దారి	14	[illegible]
545	68	[illegible]	5-197	13	[illegible]	ఖాళీ స్థలం	12	దారి	16	[illegible]
546	68	[illegible]	5-86	14	[illegible]	16	ఖాళీ స్థలం	12	ఖాళీ స్థలం	[illegible]
547	68	[illegible]	2-285/2	15	[illegible]	ఖాళీ స్థలం	14	10 ఖాళీ స్థలం	16	[illegible]
548	68	[illegible]	5-84	16	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	15	17	[illegible]
549	68	[illegible]	5-83	17	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	16	ఖాళీ స్థలం	[illegible]
550	68	[illegible]	5-89	18	[illegible]	19	ఖాళీ స్థలం	11	ఖాళీ స్థలం	[illegible]
551	68	[illegible]	5-90	19	[illegible]	20	10	11	ఖాళీ స్థలం	[illegible]
552	68	[illegible]	5-80	20	[illegible]	22	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	21	[illegible]
553	68	[illegible]	2-258	21	[illegible]	22	ఖాళీ స్థలం	20 ఖాళీ స్థలం	దారి	[illegible]
554	68	[illegible]	5-81	22	[illegible]	ఖాళీ స్థలం	[illegible]	ఖాళీ స్థలం	[illegible]	[illegible]
555	68	[illegible]	5-79	23	[illegible]	ఖాళీ స్థలం	21	22	దారి	[illegible]
556	68	[illegible]	2-285/2	24	[illegible]	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	దారి	[illegible]
557	68	[illegible]	5-207	25	[illegible]	దారి	ఖాళీ స్థలం	దారి	26	[illegible]
558	68	[illegible]	5-89	26	[illegible]	దారి	దారి	ఖాళీ స్థలం, 25	27,28	[illegible]
559	68	[illegible]	7-215	27	[illegible]	20	ఖాళీ స్థలం	20	ఖాళీ స్థలం	[illegible]
560	68	[illegible]	6-205/2	28	[illegible]	దారి	27	20	ఖాళీ స్థలం	[illegible]
561	68	[illegible]	5-78	29	[illegible]	[illegible]	ఖాళీ స్థలం	దారి	30, 31	[illegible]
562	68	[illegible]	5-75	30	[illegible]	31	ఖాళీ స్థలం	29	ఖాళీ స్థలం	[illegible]
563	68	[illegible]	5-76	31	[illegible]	33	30	29	ఖాళీ స్థలం	[illegible]
564	68	[illegible]	5-77	32	[illegible]	ఖాళీ స్థలం	[illegible]	ఖాళీ స్థలం	[illegible]	[illegible]
565	68	[illegible]	5-73	33	[illegible]	దారి	31,34	32	35	[illegible]
566	68	[illegible]	5-74	34	[illegible]	33	ఖాళీ స్థలం	33	ఖాళీ స్థలం	[illegible]
567	68	[illegible]	5-72	35	[illegible]	దారి	ఖాళీ స్థలం	33	ఖాళీ స్థలం	[illegible]
568	68	[illegible]	6-207/1	36	[illegible]	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	37	[illegible]
569			5-207/2		[illegible]					[illegible]
570	68	[illegible]	5-205/1	37	[illegible]	ఖాళీ స్థలం	[illegible]	36	38	[illegible]
571	68	[illegible]	5-205	38	[illegible]	ఖాళీ స్థలం	దారి	37	దారి	[illegible]
572	68	[illegible]		39	[illegible]	ఖాళీ స్థలం	దారి	దారి	40	[illegible]
573	68	[illegible]	5-206	40	[illegible]	ఖాళీ స్థలం	దారి	39	ఖాళీ స్థలం	[illegible]
574	68	[illegible]	2-184	41	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	[illegible]
575	68	[illegible]	5-71	42	[illegible]	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	43	[illegible]
576	68	[illegible]	5-208	43	[illegible]	ఖాళీ స్థలం	దారి	42	ఖాళీ స్థలం	[illegible]
577	68	[illegible]	5-70	44	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	45	[illegible]
578	68	[illegible]	5-69	45	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	44	46	[illegible]
579	68	[illegible]	5-68	46	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	45	47	[illegible]
580	68	[illegible]	5-67	47	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	46	48	[illegible]
581	68	[illegible]	5-66	48	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	47	49	[illegible]
582	68	[illegible]	5-65	49	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	48	ఖాళీ స్థలం	[illegible]
583	48/69/1,4	[illegible]	6-180	1	[illegible]	2	ఖాళీ స్థలం	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
584	48/69/1,4	[illegible]	6-181	2	[illegible]	3	1	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
585	48/69/1,4	[illegible]	6-182	3	[illegible]	4	2	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
586	48/69/1,4	[illegible]	6-183	4	[illegible]	5	3	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
587	48/69/1,4	[illegible]	6-184	5	[illegible]	6	4	రోడ్డు	4	[illegible]
588	48/69/1,4	[illegible]	6-185	6	[illegible]	7	5	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
589	48/69/1,4	[illegible]	6-185	7	[illegible]	9	6	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
590	48/69/1,4	[illegible]	6-188	9	[illegible]	10	7	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
591	48/69/7	[illegible]		10	[illegible]	12	9	రోడ్డు	11	[illegible]
592	48/69/7	[illegible]	6-189	11	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	10	ఖాళీ స్థలం	[illegible]
593	48/69/7	[illegible]	6-171	12	[illegible]	14	10	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
594	48/69/7	[illegible]	6-173	14	[illegible]	16	12	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
595	48/69/7	[illegible]	4-113	15	[illegible]	16	14	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
596	48/69/7	[illegible]	6-177	16	[illegible]	17	15	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
597	48/69/7	[illegible]		17	[illegible]	18	15	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
598	48/69/7	[illegible]	5-119	18	[illegible]	19	17	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
599	48/69/7	[illegible]	5-179	19	[illegible]	20	18	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
600	48/69/7	[illegible]	6-179		[illegible]	[illegible]	[illegible]	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
601	48/69/7	[illegible]	5-181	20	[illegible]	21	19	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
602	48/69/7	[illegible]	6-183	21	[illegible]	22	20	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
603	48/69/7	[illegible]	6-183	22	[illegible]	23	21	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
604	48/69/7	[illegible]	6-185	23	[illegible]	దారి	22	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
605	48/69/7	[illegible]	6-186	24	[illegible]	[illegible]	[illegible]	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
606	48/69/7	[illegible]	6-188	26	[illegible]	27	24	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
607	48/69/7	[illegible]		27	[illegible]	28	26	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
608	48/69/7	[illegible]	6-189	28	[illegible]	29	27	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
609	48/69/7	[illegible]	6-191	29	[illegible]	30	28	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
610	48/69/7	[illegible]	6-192	30	[illegible]	31	29	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
611	48/69/7	[illegible]	6-1	31	[illegible]	32	30	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
612	48/69/7	[illegible]		32	[illegible]	33	31	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
613	48/69/7	[illegible]		33	[illegible]	రోడ్డు	32	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
614	65	[illegible]	6-207	1	[illegible]	2	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	రోడ్డు	[illegible]
615	65	[illegible]	6-205	2	[illegible]	ఖాళీ స్థలం	1	ఖాళీ స్థలం	రోడ్డు	[illegible]
616	65	[illegible]	6-13	3	[illegible]	5	ఖాళీ స్థలం	4	రోడ్డు	[illegible]
617	65	[illegible]	6-14	4	[illegible]	10	ఖాళీ స్థలం	12,13	[illegible]	[illegible]
618	65	[illegible]		5	[illegible]	7,8,9	[illegible]	10, ఖాళీ స్థలం	రోడ్డు	[illegible]
619	65	[illegible]		6	[illegible]	రోడ్డు	12	25, ఖాళీ స్థలం	10, ఖాళీ స్థలం	[illegible]
620	65	[illegible]	6-10	7	[illegible]	రోడ్డు	6	8	రోడ్డు	[illegible]
621	65	[illegible]		8	[illegible]	రోడ్డు	6	[illegible]	7	[illegible]
622	65	[illegible]	6-9	9	[illegible]	రోడ్డు	8	11	8	[illegible]
623	65	[illegible]		10	[illegible]	ఖాళీ స్థలం	4	6	5	[illegible]
624	65	[illegible]		11	[illegible]	రోడ్డు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	[illegible]	[illegible]
625	65	[illegible]	6-21	12	[illegible]	6	16	ఖాళీ స్థలం	4	[illegible]
625			6-18	12	[illegible]					[illegible]
627	65	[illegible]	6-25	13	[illegible]	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	4	[illegible]
628			6-20		[illegible]					
629			6-23	14	[illegible]			ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	[illegible]
630	65	[illegible]	6-24	14B	[illegible]	26	ఖాళీ స్థలం			[illegible]
631			6-19	14C	[illegible]					[illegible]
632			6-22	14D	[illegible]					[illegible]
633	65	[illegible]	6-30	15	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	[illegible]
634	65	[illegible]	6-26	16	[illegible]	ఖాళీ స్థలం	రోడ్డు	దారి	17	[illegible]
635	65	[illegible]	6-27	17	[illegible]	ఖాళీ స్థలం	రోడ్డు	16	18	[illegible]
636	65	[illegible]	6-28	18	[illegible]	19	రోడ్డు	17	[illegible]	[illegible]
637	65	[illegible]	6-32	19	[illegible]	ఖాళీ స్థలం	18	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	[illegible]
638	65	[illegible]	6-29	20	[illegible]	ఖాళీ స్థలం	రోడ్డు	16	21	[illegible]
639	65	[illegible]	6-33	21	[illegible]	ఖాళీ స్థలం	రోడ్డు	20	ఖాళీ స్థలం	[illegible]
640	65	[illegible]	6-31	22	[illegible]	ఖాళీ స్థలం	రోడ్డు	ఖాళీ స్థలం	23	[illegible]
641	65	[illegible]	6-34	23	[illegible]	ఖాళీ స్థలం	రోడ్డు	22	రోడ్డు	[illegible]
642	65	[illegible]	6-35	24	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	[illegible]
643	65	[illegible]	6-16	25	[illegible]	ఖాళీ స్థలం	14	దారి	[illegible]	[illegible]
644			6-17		[illegible]					[illegible]
645			5-175		[illegible]					[illegible]
646	116	[illegible]	5-193	1	[illegible]	ఖాళీ స్థలం	రోడ్డు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	[illegible]
647	82	[illegible]		1	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	[illegible]
649	82	[illegible]		2	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	[illegible]
648	82	[illegible]		3	[illegible]	4,5	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	[illegible]
650	82	[illegible]		4	[illegible]	ఖాళీ స్థలం	3	ఖాళీ స్థలం	[illegible]	[illegible]
651	82	[illegible]		5	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	4	ఖాళీ స్థలం	[illegible]
652	82	[illegible]		6	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	[illegible]
653	81	[illegible]	1-130	1	[illegible]	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
654	81	[illegible]	1-127	2	[illegible]	[illegible]	ఖాళీ స్థలం	దారి రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
655	81	[illegible]	1-128	3	[illegible]	4	ఖాళీ స్థలం	2	రోడ్డు	[illegible]
656	81	[illegible]	1-129	4	[illegible]	ఖాళీ స్థలం	[illegible]	దారి రోడ్డు	ఖాళీ స్థలం	[illegible]
657	81	[illegible]	1-161	5	[illegible]	[illegible]	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	[illegible]
658	81	[illegible]	1-129	6	[illegible]	7	5	దారి	ఖాళీ స్థలం	[illegible]
659	81	[illegible]	1-164	7	[illegible]	ఖాళీ స్థలం	6	దారి	ఖాళీ స్థలం	[illegible]

(మిగతా VIIవ పేజీలో)

సాక్షి
తూర్పుగోదావరి

శనివారం | 5 | ఆగస్టు | 2023



నిత్యాన్నదానానికి విరాళం

అయినవిల్లి: విఘ్నేశ్వరస్వామివారి ఆలయం లో నిత్యాన్నదాన పథకానికి దవులూరి గిరిజ, కుటుంబ సభ్యులు శుక్రవారం రూ.10,116 విరాళంగా అందజేశారు.



నిత్యాన్నదాన పథకానికి...

అన్నవరం: సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి ఈరంకి నాగ వేంకట సుబ్బారాయుడు (పాయకరావుపేట) శుక్రవారం రూ.1,11,116 విరాళాన్ని సమర్పించారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు రూ. 1.07 లక్షల విరాళం



ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు దొడ్డి హైమావతి శుక్రవారం రూ. 1,07,500 విరాళంగా అందజేశారు. జంగారెడ్డిగూడెంకు చెందిన ఆమె ముందుగా స్వామి, అమ్మవార్లను దర్శించారు.

న్యూస్‌రీల్

ఉత్తమ సొసైటీగా కడియపులంక



మంత్రి కాకాణి చేతుల మీదుగా సత్కారం అందుకుంటున్న తిరుమలశెట్టి శ్రీను

కడియం: ఖాతాదారులకు అందించిన ఉత్తమ సేవలు, పాలనాపరమైన నిర్ణయాలతో జిల్లాలోనే మూడు ఉత్తమ సొసైటీల్లో ఒకటిగా కడియపులంక నెహ్రూ విశాల సహకార పరపతి సంఘం నిలిచింది. ఈ మేరకు సొసైటీ త్రీమెన్ కమిటీ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీను, సిబ్బంది ఆప్కాబ్‌ను 60 ఏళ్ల వేడుకల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం అభినందించారు. సహకారశాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు. కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు పాల్గొన్నారు. అలాగే కోరుకొండ, వల్లూరు సొసైటీలు కూడా ఉత్తమ సొసైటీలుగా నిలిచాయి.

శాస్త్రీయ భావనలపై అవగాహన



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఈవో అబ్రహం

కంబాలచెరువు: హిరోషిమా నాగసాకి దినోత్సవం సందర్భంగా అన్ని పాఠశాలల్లో ఈ నెల 7, 8, 9 తేదీల్లో కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా రూపొందించిన పోస్టర్లను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మానవాళి మనుగడకు సైన్స్ చేస్తున్న విశేష కృషి, ఆవిష్కరణలపై చర్చలు, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ కన్నూరి సతీష్‌బాబుని ఆదేశించారు. విద్యార్థులకు శాస్త్రీయ అవగాహనపై మక్కువ పెంచేందుకు సైన్స్ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి తిరుమల దాసు, అర్బన్ రేంజ్ డీఐ దిలీప్ కుమార్, డీఈఓ కార్యాలయ ఏడీ వెంకటరాజు పాల్గొన్నారు.

మిగులు జలాల విడుదల

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి శుక్రవారం రాత్రి 2,17,197 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేశారు. బ్యారేజీ వద్ద నీటి ఉధృతి మరింత తగ్గింది. రాత్రి 10.20 అడుగులకు నీటి మట్టం చేరింది. ఖరీఫ్ సాగుకు సంబంధించి డెల్టా కాలువలకు 14,500 క్యూసెక్కుల నీటిని వదిలారు.

వివిధ కోర్సులలో యువతకు శిక్షణ

రాజమహేంద్రవరం రూరల్: కలెక్టరేట్ ఆవరణలోని రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ స్కిల్‌హబ్ కాలేజీలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ ఎస్‌డీసీ), నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (నేక్) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు స్కిల్‌హబ్ కాలేజీ-ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అల్లంరాజు శ్రీరామచంద్ర మూర్తి, నేక్ అసిస్టెంట్ డైరెక్టర్ జె.రాజు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. సీడాప్-డీడీయూ-జీకేవై పథకం ద్వారా 21 ఏళ్ల నుంచి 35 ఏళ్ల గ్రామీణ యువతకు ఆగస్టు మొదటి పక్షంలో శిక్షణ ప్రారంభం కానుంది.

- ప్లంబింగ్ సూపర్ వైజర్, ఫోర్‌మాన్ ఎలక్ట్రికల్ వర్క్స్-కన్‌స్ట్రక్షన్స్ కోర్సులకు శిక్షణతో పాటు ఉపాధి కల్పిస్తారు. ఉచిత భోజనం, వసతి, స్టడీ మెటీరియల్ అందజేస్తారు. నిర్ణీత వేళల్లో బోధన, ఓజేటీ వృత్యంతర శిక్షణ మూడు నెలలకు పైగా ఉంటుంది. ఈ కోర్సులకు అనుబంధంగా ఇంగ్లిష్, ఐటీ, సాఫ్ట్‌స్కిల్స్‌ను బోధిస్తారు.
- ప్లంబింగ్ సూపర్ వైజర్ కోర్సుకు ఒకేషనల్ ఇంటర్మీడియెట్ ప్లంబింగ్ లేదా సివిల్, మెకానిక్ ఇంజినీరింగ్‌తో డిప్లమో లేదా, ఐటీఐ ప్లంబింగ్ చేసి, ఆ రంగంలో 3, 4 ఏళ్ల అనుభవం కలవారు అర్హులు. నేషనల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ లెవెల్ ఫోర్ సర్టిఫికెట్ కలవారికి అర్హత ఉంది.
- కన్‌స్ట్రక్షన్ ఫోర్‌మాన్ ఎలక్ట్రికల్ వర్క్స్‌లో ప్రవేశానికి ఐటీఐ లేదా డిప్లమో ఎలక్ట్రికల్ లేదా ఇంటర్, ఒకేషనల్ ఇంటర్మీడియట్ ఎలక్ట్రికల్ చేసిన వారు అర్హులు.
- ప్లంబింగ్ సూపర్ వైజర్ కోర్సుకు సంబంధించి ఫ్యాకల్టీ జయలక్ష్మి (89197 84495), కన్‌స్ట్రక్షన్ ఫోర్‌మాన్ ఎలక్ట్రికల్ వర్క్స్ కోసం ఫ్యాకల్టీ కనకదుర్గా మహాలక్ష్మి (62811 14627)ని సంప్రదించి పేర్లు నమోదు చేయించుకోవాలి.

స్వగృహమస్తు





చిత్రంలోని మహిళ పేరు అలజింగి అచ్యుత. నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామం. భర్త చిన్నారావు నాయీబ్రాహ్మణ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. భర్త సంపాదన పిల్లల చదువులు, కుటుంబ పోషణకు అంతంత మాత్రంగా సరిపోయేది. అద్దె ఇంట్లో ఉండటంతో అద్దె కట్టేందుకు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. తమకు సొంతిల్లు కావాలని గత కొన్నేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా లాభం లేదు. సమిశ్రగూడెంలో జగనన్న కాలనీలో ఇంటి స్థలం, ఇళ్లు మంజూరు కావడంతో ఇళ్లు కట్టుకుని ప్రస్తుతం ప్రశాంత జీవనం సాగిస్తున్నారు.





గుడిపాటి సుబ్బలక్ష్మిది సమిశ్రగూడెం గ్రామం. భర్త సత్యనారాయణ వ్యవసాయ పనులు చేసుకునే వారు. ఐదేళ్ల క్రితం శస్త్ర చికిత్స జరగడంతో ఇంటికే పరిమితమయ్యారు. ఒకవైపు కుటుంబ పోషణ భారం, మరో వైపు ఇంటి అద్దె కట్టలేక నానా పాట్లు పడేవారు. సొంతింటి కోసం ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకున్న దాఖలాలు లేవు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్జీ పెట్టిన వెంటనే ఇళ్లు మంజూరైంది. నిర్మాణ పనులు పూరి పూర్తి చేసుకుని ఆరు నెలల క్రితం గృహ ప్రవేశం చేశారు. ప్రస్తుతం ఆనందంగా గడుపుతున్నారు.

- పేదల సొంతింటి కల సాకారం
- జిల్లాలో చురుగ్గా ఇళ్ల నిర్మాణాలు
- ఇప్పటికే చాలావోట్ల గృహ ప్రవేశాలు పూర్తి
- లక్ష్యాన్ని సాధించేందుకు ప్రణాళికలు

సాక్షి, రాజమహేంద్రవరం/నిడదవోలు రూరల్: పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు పడుతున్నాయి. వారిని శాశ్వత గృహ యజమానులుగా మార్చేందుకు ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది. అన్ని రకాల ఏర్పాట్లు, వసతుల కల్పనలో జిల్లా అధికార యంత్రాంగా తలమునకలవుతోంది. గృహాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది. అధికారులు ప్రత్యేక బృందంగా ఏర్పడి ఇళ్ల నిర్మాణ పనులకు పర్యవేక్షిస్తున్నారు. ఇల్లు కట్టుకోలేని వారికి అవగాహన కల్పించి నిర్మించుకునేలా ప్రోత్సహిస్తున్నారు. ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తుండటంతో ఇల్లు కట్టుకునేందుకు లబ్ధిదారుల ముందుకు వస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యంలో 94 శాతం నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయంటే పనులు ఏ మేరకు జరుగుతున్నాయో అవగతం అవుతోంది.

జిల్లాలో ఇలా..

జిల్లా వ్యాప్తంగా 68,519 ఇళ్లు నిర్మించాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. 64,294 గృహ నిర్మాణ పనులు ప్రారంభించి 94 శాతం లక్ష్యాన్ని చేరుకున్నారు. మిగిలిన 4,225 ప్రారంభించాల్సి ఉంది. ఇప్పటికే 18,565 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేసి తమ సొంతింటి కలను నిజం చేసుకున్నారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. పునాది దశకు చేరనివి 33,444 ఉండగా.. పునాది దశలో 9,930, గోడలు పూర్తయినవి 1,956, పైకప్పు స్థాయిలో 399 గృహాలు ఉన్నాయి. వీటి నిర్మాణాలు వేగవంతం చేయడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. ప్రతి మండలంలో హౌసింగ్ అధికారులు, తహశీల్దార్లు ప్రత్యేక బృందంగా ఏర్పడి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

వసతుల కల్పనకు ప్రాధాన్యం

జగనన్న కాలనీల్లో వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నారు. లేఅవుట్లలో గృహాలు నిర్మించుకునేందుకు మెటీరియల్‌ను అందుబాటులో ఉంచుతున్నారు. తాగునీటి కోసం బోర్లు తవ్వుతున్నారు. తాగు, మిగిలిన అవసరాలకు నీటిని సమకూరుస్తున్నారు. ఇంటి నిర్మాణం పూర్తయినా కాలనీల్లో నివసించేందుకు వీలుగా ఏర్పాట్లు ఉంటుండటంతో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు వస్తున్నారు.

నయాపైసా ఖర్చు లేకుండా...!

జగనన్న కాలనీల్లో నిర్మించే ఇళ్లకు లబ్ధిదారులు విద్యుత్ కనెక్షన్‌కు నయాపైసా ఖర్చు లేకుండా ప్రభుత్వం ఉచితంగా ఇస్తోంది. ఒక్కో కనెక్షన్‌కు సుమారు రూ.2,500 ఖర్చవుతుంది. ఒక్కో లేఅవుట్‌కు సుమారు రూ.30 లక్షల వరకు ఖర్చవుతుందని విద్యుత్ శాఖ అధికారులు అంచనాలు రూపొందించారు. అయినా ఖర్చుకు వెనకాడకుండా పేదల ఇళ్లకు ఉచిత వెలుగులు అందించేందుకు శ్రీకారం చుట్టింది. విద్యుత్ సర్వీసు వైరు, మీటరు, బోర్డు ఉచితంగా ఇవ్వనున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసి వారిచ్చిన రసీదును సంబంధిత ఏఈ కార్యాలయంలో అందజేస్తే సెక్యూరిటీ డిపాజిట్, డెవలప్‌మెంట్ చార్జీలు వసూలు చేయకుండా కనెక్షన్ అమరుస్తున్నారు.



వెలుగుబంద లేఅవుట్

జిల్లాలో గృహ నిర్మాణ పురోగతి ఇలా..

మండలం	మంజూరైన ఇళ్లు	గ్రౌండింగ్ పూర్తయినవి	నిర్మాణాల మొత్తం	శాతం
నల్లజెర్ల	2,016	1,689		84
కొవ్వూరు	3,867	3,345	1,435	87
పెరవలి	2,489	2,235	1,434	90
రాజమండ్రి అర్బన్	11,151	10,154	993	91
చాగల్లు	3,697	3,381	1,480	91
తాళ్లపూడి	2,306	2,121	531	92
నిడదవోలు	4,023	3,711	1,376	92
గోపాలపురం	1,149	1,061		92
కొవ్వూరు (అర్బన్)	3,495	3,261	833	93
గోకవరం	974	922	183	95
నిడదవోలు అర్బన్	2,867	2,731	777	95
దేవరపల్లి	2,944	2,810	0	95
సీతానగరం	1,796	1,719	525	96
ఉండ్రాజవరం	3,290	3,165	1,593	96
కడియం	2,764	2,664	817	96
రాజానగరం	4,664	4,567	2,033	98
కోరుకొండ	2,439	2,391	882	98
రంగంపేట	4,707	4,642	1,467	99
బిక్కవోలు	2,629	2,601	817	99
అనపర్తి	2,425	2,404	675	99

మరో 4,534 ఇళ్లు మంజూరు

రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని వెలుగుబందలో ఇప్పటికే జగన్న ఇళ్ల పథకంలో అతిపెద్ద లేఅవుట్ కేటాయించారు. 13,069 ఇళ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన జరుగుతోందని హౌసింగ్ డీఈ కె.సూరిబాబు తెలిపారు. దీనికి తోడు ఈ నియోజకవర్గానికి మరో 4,534 ఇళ్లు కొత్తగా మంజూరయ్యాయి. దీంతో మరింత మందికి స్వగృహ ప్రాప్తి కలగనుంది.

ఇళ్లకు అత్యంత ప్రాధాన్యం



గృహ నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. పనులు వేగవంతం అయ్యేలా చూస్తున్నాం. క్షేత్రస్థాయి పర్యటనలో లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతున్నాం. ఏవైనా సమస్యలు ఉంటే చెప్పాలని కోరుతున్నాం. ఇల్లు కట్టుకుంటే బిల్లు సకాలంలో వస్తుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని లబ్ధిదారుల్లో చైతన్యం తీసుకువస్తున్నాం.

– కె.మాధవీలత, జిల్లా కలెక్టర్

మస్కట్‌లో చిక్కుకున్న యువతి

హోం మంత్రి వనిత చొరవతో సురక్షితంగా స్వగ్రామానికి..

- ఫలించిన తానేటి వనిత సంప్రదింపులు
- కృతజ్ఞతలు తెలిపిన బాధితురాలు

కొవ్వూరు: ఏజెంట్ వల్ల మోసపోయి మస్కట్‌లో చిక్కుకుపోయిన నిడదవోలు మండలం తిమ్మరాజుపాలేనికి చెందిన ఓ మహిళ రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత చొరవతో సురక్షితంగా స్వగ్రామానికి చేరింది. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులందరూ శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి వనితను కలసి కృతజ్ఞతలు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ఉపాధి కోసం గెడ్డం ప్రభ అనే మహిళ ఉపాధి కోసం మస్కట్ వెళ్లి, ఏజెంట్ చేసిన మోసం వల్ల అక్కడే చిక్కుకుపోయింది. ప్రభ దుస్థితిని ఆమె తల్లి కొండేపూడి సత్యవతి కొద్దిరోజుల క్రితం హోం మంత్రి వనిత దృష్టికి తీసుకొచ్చారు. నెల రోజుల విజిటింగ్ వీసాతో ఏజెంట్ పంపించడంతో ప్రభ అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంది. ఇలాం ఎందుకు చేశావని ఏజెంట్‌ను అడిగితే కల్లబొల్లి కబుర్లు చెబుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న హోంమంత్రి వెంటనే స్పందించి జూలై 25న కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్‌కు లేఖ రాశారు. దాంతో విదేశాంగ శాఖ అధికారులు ప్రభ యోగక్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అక్కడి రాయబారి కార్యాలయంతో చర్చలు జరిపారు. తుదకు బాధితురాలిని సురక్షితంగా స్వగ్రామానికి చేర్చారు. మస్కట్‌లో చిక్కుకున్న తనను స్వగ్రామానికి తీసుకు రావడానికి కృషి చేసిన మంత్రి వనితకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గెడ్డం ప్రభ, ఆమె కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



కొవ్వూరులో హోం మంత్రి వనితను కలిసిన గెడ్డం ప్రభ, ఆమె తల్లి కొండేపూడి సత్యవతి

పారదర్శకంగా సామర్థ్య నిర్ధారణ

- జిల్లాలో 140 రైస్‌మిల్లుల గుర్తింపు
- జేసీ తేజ్ భరత్

ప్రకాశం నగర్(రాజమహేంద్రవరం): ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేసే కస్టమైజ్డ్ మిల్లింగ్ రైస్‌మిల్లర్ల సామర్థ్యం నిర్ధారణ అత్యంత పారదర్శకంగా చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్ భరత్ స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో సంబంధిత సమన్వయ అధికారులతో సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ మిల్లర్ల సామర్థ్యాన్ని క్షేత్రస్థాయిలో నిర్ధారణ చేసుకుని, ఆ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన సీఎంఆర్ మిల్లు ద్వారా బఫర్ గోడౌన్, అక్కడ నుంచి ఎంఎల్ఎస్ పాయింట్, చౌక ధరల దుకాణం, మొబైల్ డెలివరీ యూనిట్ వాహనం ద్వారా లబ్ధిదారులకు చేరుతుందన్నారు. ఈ క్రమంలో ధాన్యం సేకరణకు సంబంధించిన సామర్థ్యం, ఇతర మౌలిక సదుపాయాల నిర్ధారణ కోసం పౌరసరఫరా, అనుబంధ విభాగాల ద్వారా కాకుండా ఇతర శాఖల అధికారులూ తనిఖీలు నిర్వహించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ తేజ్ భరత్

కార్మిక, సహకార, పరిశ్రమలు, డివిజనల్ అభివృద్ధి అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తో తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో సీఎంఆర్ రైస్‌మిల్లులుగా 140 మిల్లులను గుర్తించామని, ఆ మేరకు ఏడురోజుల్లో క్షేత్రస్థాయిలో తనిఖీలు పూర్తి చేయాలన్నారు. కాగా.. జిల్లా పౌర సరఫరాల అధికారి పి.విజయ భాస్కర్ ప్రొక్యూర్‌మెంట్ యాప్‌పై శిక్షణ ఇచ్చారు. సమావేశంలో మార్కెటింగ్ జిల్లా మేనేజర్ ఎ.కుమార్, ఏఎస్‌వో వి.త్రినాథరావు, సహాయ లేబర్ కమిషనర్ బీఎస్ఎం వలీ, జిల్లా సహకార అధికారి వై.ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

7న వికాసలో జాబ్‌మేళా

కాకినాడ సిటీ: కాకినాడ వికాస కార్యాలయంలో ఈనెల 7న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ కె లచ్చారావు శుక్రవారం తెలిపారు. రిలయన్స్ ట్రెండ్స్‌లో రిటైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, అల్బర్టా ఇంటర్‌నేషల్ ఐ హాస్పటల్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్, శ్రీ సత్యమూర్తి హాస్పటల్‌లో కో ఆర్డినేటర్, రిసెప్షనిస్ట్, పబ్లిక్ రిలేషన్‌షిప్ ఆఫీసర్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నిషియన్, నిట్ (ఐసీఐసీఐ) బ్యాంక్‌లో రిలేషన్ షిప్ మేనేజర్, డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ, ఇసుజు మోటర్స్, డిక్సాన్ అండ్ హ్యూందాయ్ మోబీస్ కంపెనీల్లో టెక్నిషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. డీడీయుజీకెవై స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పించనున్నారు. పై ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో, డిగ్రీ, బిటెక్, ఉత్తీర్ణులైన 35 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి నెలకు రూ. 12 వేల నుంచి రూ. 25 వేల వరకు జీతం, ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 7న కలెక్టరేట్ ఆవరణలో ఉన్న వికాస కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌లతో హాజరు కావచ్చని పీడీ వివరించారు.

సత్యదేవుని సన్నిధి.. పర్యావరణ పెన్నిధి

అన్నవరంలో 15 నుంచి ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌పై నిషేధం

- వాటి స్థానంలో మొక్కజొన్న గింజలతో తయారయ్యే నాన్ ప్లాస్టిక్ బాటిల్స్ వినియోగం
- బయో ఎలైట్ సంస్థతో సంప్రదింపులు

ప్రయాణంలో అయినా.. పర్యటనకు వెళ్లినా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌నే వినియోగిస్తున్నారు. పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించే క్రమంలో ప్రత్యామ్నాయంగా గాజు, స్టీల్, కాపర్ బాటిల్స్‌ను అక్కడక్కడా కొందరు వాడుతున్నారు. అయితే.. మొక్కజొన్న గింజలతో కూడా వాటర్ బాటిల్స్ తయారవుతున్నాయి. దేశంలోనే తొలిసారిగా ఈవిధమైన నాన్ ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌ను హైదరాబాద్‌కు చెందిన బయో ఎలైట్ సంస్థ తయారు చేస్తోంది. ఇవి చూడటానికి అచ్చం ప్లాస్టిక్ బాటిల్స్‌లానే ఉంటాయి. – అన్నవరం



అన్నవరం దేవస్థానం

అన్నవరంలోని శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆగస్టు 15 నుంచి ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌ను నిషేధిస్తున్నారు. వీటికి ప్రత్యామ్నాయంగా గాజు, స్టీల్ లేదా కాపర్ బాటిల్స్ మాత్రమే ఉపయోగించాలని దేవస్థాన ప్రాంగణంలోని వ్యాపారులకు ఈఓ చంద్రశేఖర్ అజాద్ సర్క్యులర్ జారీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న బయో ఎలైట్ సంస్థ తాము తయారు చేస్తున్న నాన్ ప్లాస్టిక్ బాటిల్స్ సరఫరాకు దరఖాస్తు చేసుకుంది. గాజు వాటర్ బాటిల్ ధర రూ.80 నుంచి రూ.100 వరకూ ఉంటుందని, పొరపాటున కింద పడి, పగిలితే భక్తులకు ప్రమాదమని పేర్కొంది. అలాగే స్టీల్ లేదా మరే ఇతర మెటల్‌తో తయారు చేసిన బాటిల్స్ ఖరీదు రూ.100 కన్నా ఎక్కువని, తాము తయారు చేసిన నాన్ ప్లాస్టిక్ వాటర్ బాటిల్‌లో వాటర్ నింపి రూ.40కే సరఫరా చేస్తామని బయో ఎలైట్ సంస్థ ఎండీ దిలీప్ దేవస్థానానికి దరఖాస్తు చేశారు.

ఇవీ ప్రత్యేకతలు

బయో ఎలైట్ సంస్థ మొక్కజొన్న గింజలను ద్రవంగా మార్చి.. హానికరం కాని కొన్ని రసాయనాలను కలిపి జర్మన్ టెక్నాలజీతో ఈ బాటిల్స్ తయారు చేస్తోంది. ఇది చూడటానికి అచ్చం ప్లాస్టిక్ వాటర్ బాటిల్‌లానే కనిపిస్తుంది. దానికన్నా కాస్త మెత్తగా ఉంటుంది. దీనిని మూడు నెలల వరకూ వాడుకోవచ్చు. ఆ తరువాత ఆటోమెటిక్‌గా ఈ బాటిల్ శిథిలమై, ఏడాది నుంచి రెండేళ్లలోగా భూమిలో కలిసి పోతుంది. ఈ బాటిల్‌ను నాన్ ప్లాస్టిక్‌గా గుర్తిస్తూ న్యూఢిల్లీలోని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సర్టిఫికెట్ కూడా ఇచ్చిందని దిలీప్ 'సాక్షి'కి తెలిపారు. దీంతోపాటు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్స్ ఇంజినీరింగ్ ట్రెనింగ్ (సీఐపీఈటీ) ధ్రువీకరించిన సర్టిఫికెట్లను కూడా ఆయన దేవస్థానానికి సమర్పించారు.

బాటిల్ విక్రయాలకు అనుమతి



దేవదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ అన్నవరం క్షేత్రంలో గత వారం పర్యటించగా.. ఆయన సమక్షంలో ప్లాస్టిక్ వాటర్ బాటిల్, బయో ఎలైట్ బాటిల్స్‌ను కాల్చి పరీక్షించాం. బయో ఎలైట్ బాటిల్ పొగ రాకుండా కాలిపోయింది. మొక్కజొన్న కాల్చితే వచ్చే వాసన వచ్చింది. ప్లాస్టిక్ వాటర్ బాటిల్‌ను కాల్చితే పొగతో పాటు చుక్కచుక్కలుగా ప్లాస్టిక్ కింద పడింది. చివరన ప్లాస్టిక్ ముద్దలా వచ్చింది. బయో ఎలైట్ బాటిల్స్‌ను మరోసారి సీఐపీఈటీ సంస్థకు పంపించాం. పరీక్ష చేయిస్తే ఇవి నాన్ ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ అని తేలింది. ఈ నేపథ్యంలో దేవస్థానంలో షాపుల ద్వారా విక్రయించేందుకు అనుమతించాం. నీటితో బాటిల్‌ను రూ.40 ధరకు విక్రయించాలని నిర్ణయించాం.

– ఎస్ఎస్ చంద్రశేఖర్ అజాద్, ఈఓ, సత్యదేవుని ఆలయం

ఇండియాలోనే తొలిసారి

హైదరాబాద్ మల్కాజ్‌గిరిలో మా కంపెనీ ఉంది. హైదరాబాద్ చుట్టుపక్కల కొన్ని రిసార్ట్స్‌కు, షాపింగ్ మాల్స్‌కు మా వాటర్ బాటిల్స్ సరఫరా చేస్తున్నాం. అన్నవరం దేవస్థానానికి సరఫరా చేసేందుకు దరఖాస్తు చేసుకున్నాం. నెలకు లక్ష బాటిల్స్ సరఫరా చేసే సామర్థ్యం ఉంది. దేవస్థానంలో అమ్మకాలను బట్టి ఇంకా ఎక్కువ కూడా సరఫరా చేస్తాం.

– దిలీప్, ఎండీ, బయో ఎలైట్ సంస్థ

క్లుప్తంగా

ఎస్‌పీఎల్‌గా పోటీ చేయొద్దన్నారని మనస్థాపం

- గోదావరిలో దూకేందుకు యత్నించిన యువకుడు
- రక్షించిన పోలీసులు



కొవ్వూరు పట్టణ పోలీసులు కాపాడిన మామిడి మనోహర్

కొవ్వూరు: తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామానికి చెందిన మామిడి మనోహర్ ఎస్‌పీఎల్ (స్కూల్ పీపుల్స్ లీడర్) ఎన్నికల్లో పోటీ చేస్తానని తల్లికి చెప్పగా వద్దని నిరాకరించడంతో మనస్థాపం చెందాడు. స్కూలులో అందరికీ చెప్పేశాను, నా పరువు పోతుందని కోపగించి ఇంట్లోనుంచి బయటి వచ్చేశాడు. శుక్రవారం రోడ్డు కం రైలు వంతెనపై నుంచి గోదావరిలో దూకేందుకు ప్రయత్నించాడు. పట్టణ సీఐ వి.జగదీశ్వరరావుకి సమాచారం రావడంతో బ్రిడ్జిపైకి వెళ్లి యువకుడిని కాపాడి స్టేషన్‌కు చేర్చారు. అనంతరం తల్లిదండ్రులకు సమాచారం అందించి యువకుడిని అప్పగించారు.

గంజాయి పట్టివేత

తుని: అక్రమంగా తరలిస్తున్న 20 కేజీల గంజాయిని పట్టుకుని ఐదుగురిని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ గీతారామకృష్ణ శుక్రవారం తెలిపారు. వివరాల్లోకెళితే..గంజాయి తరలిస్తున్నారనే ముందస్తు సమాచారంతో ఎస్సై మురళీమోహన్ తన సిబ్బందితో స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట సర్వీసు రోడ్డులో తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న హర్యానా రాష్ట్రానికి చెందిన అమిత్‌కుమార్, కరమ్‌సింగ్, కాకినాడ ఇంద్రపాలెంకు చెందిన పిల్లి జాన్‌బాబు, కాకినాడ రూరల్ మండలానికి చెందిన గుబ్బల సతీష్‌చంద్ర, కాకినాడ అర్బన్‌కు చెందిన జగన్నాథం జీవకుమార్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.10 వేల నగదు, 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలు మన్యం జిల్లా చింతపల్లి నుంచి గంజాయి కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అక్రమ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న తుని పోలీసులను డీఎస్పీ లతాకుమారి అభినందించారు.

చోరీ కేసు ఛేదించిన పోలీసులు

- రూ.80 వేల విలువైన ఆభరణాలు, బైక్ స్వాధీనం
- ఒక నిందితుడు, ఇద్దరు బాలనేరస్తుల అరెస్ట్



చోరీ కేసు గురించి వివరిస్తున్న సీఐ శ్రీనివాస్

కరప: చెడు వ్యసనాలకు బానిసైన ఒక యువకుడు దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఇందుకు ఇద్దరు బాలురను ప్రేరేపించి చోరీలు చేస్తూ పోలీసులకు చిక్కాడు. నేరస్తుల నుంచి రూ.80 వేలు విలువచేసే బంగారు ఆభరణాలు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాకినాడ రూరల్ సీఐ కె.శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం కొత్తమురమళ్లకు చెందిన విత్తనాల వీరేష్ కుమారుడు సంతోష్ ఐటీఐ చదువుతున్నాడు. సంతోష్ చెడు వ్యసనాలకు బానిసై అప్పులు చేశాడు. అవి తీర్చలేక దొంగతనాలు చేసేవాడు. కాకినాడకు చెందిన ఇద్దరు బాలురను ప్రేరేపించి, వారితో కల్సి దొంగతనాలు చేసేవాడు. కరప మండలం నడకుదురులోని బృందావనం కాలనీకి చెందిన ఉరిటి వెంకయ్యమ్మ గత నెల 18వ తేదీ రాత్రి ఒంటరిగా నిద్రిస్తుండగా సంతోష్, ఇద్దరు బాలురను ఇంటిలోకి పంపించాడు. వెంకయ్యమ్మ ముఖంపై దిండుతో ఒకరు నొక్కిపట్టుకోగా, మరొకరు కాళ్లు, చేతులు తాళ్లతో కట్టేసి రెండుచేతులకున్న నాలుగు బంగారు గాజులు, చెవుల కుండే దుద్దులను లాక్కొని పరారయ్యారు. ఈ పెనుగులాటలో వెంకయ్యమ్మ చేతులకు, చెవులకు గాయాలయ్యాయి.

సంతోష్ ఏమీ తెలియనట్టు లోనికివచ్చి, గాయపడిన బాధితురాలిని కాకినాడ తీసుకెళ్లి వైద్యం చేయించాడు. ఆ మరుసటి రోజు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరప ఎస్‌ఐ ఎస్.రామకృష్ణ కేసు నమోదు చేశారు. కాకినాడ రూరల్ సీఐ శ్రీనివాస్ నాలుగు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కరప మండలం ఉప్పలంక సమీపంలో గురువారం నిందితులు ముగ్గురు దొంగిలించిన సొత్తుతో అనుమానాస్పదంగా తచ్చాడుతుండగా వారిని పట్టుకుని కూపీలాగితే నడకుదురులో దొంతనం తామే చేసినట్టు అంగీకరించారు. బంగారు ఆభరణాలను, నిందితులను కాకినాడ కోర్టులో హాజరుపరుస్తామని సీఐ శ్రీనివాస్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న మోటార్‌బైక్ ఇంద్రపాలెం పోలీసుస్టేషన్ పరిధిలో దొంగతనం చేసిందని, దానిని ఆ స్టేషన్‌కు అప్పగిస్తామన్నారు. కరప ఎస్‌ఐ ఎస్.రామకృష్ణ, ఏఎస్‌ఐలు జి.ప్రసన్నకుమార్, వి.సూరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి సీఎస్‌ఆర్ నిధులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): తమ సంస్థ సీఎస్‌ఆర్ నిధులను సమాజంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తోందని ఓఎన్‌జీసీ రాజమహేంద్రవరం ఎసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మేనేజర్ అమిత్‌నారాయణ్ అన్నారు. శుక్రవారం స్థానిక నగరపాలక సంస్థ పరిధిలోని 16వ డివిజన్ వాంబేకాలనీలోని వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్‌లో ప్రధానమంత్రి టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్‌అండ్‌టీబీ అధికారి డాక్టర్ ఎస్.వసుంధర అధ్యక్షతన ఓఎన్‌జీసీ రాజమహేంద్రవరం ఎసెట్ నిక్షయమిత్రగా నమోదయి సీఎస్‌ఆర్ నిధులు రూ.9లక్షలతో 200 పౌష్టికాహార కిట్లను అందించారు. అమిత్‌నారాయణ్ మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులకు సంపూర్ణ ఆరోగ్యవంతులు కావడంలో తమ సంస్థ సహకారం అందించడం ఆనందంగా ఉందని చెప్పారు. డీఎల్‌డీవో డాక్టర్ ఎస్.వసుంధర మాట్లాడుతూ ఇప్పటివరకు 185 నిక్షయమిత్రాలు చేరి 1,347 మంది రోగులకు పౌష్టికాహారం కిట్లను అందించారన్నారు. ఓఎన్‌జీసీ హెడ్ హెచ్‌ఆర్ రావునావేద్, యాస్టో చైర్‌పర్సన్ జాన్ వెస్లీ , పెట్రోలియం ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ కె.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.



పౌష్టికాహార కిట్లు పంపిణీ చేస్తున్న అమిత్‌నారాయణ్, డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ వసుంధర తదితరులు

ఎస్.అన్నవరంలో విషాదఛాయలు

తుని: రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా మాతృమూర్తి సత్యనారాయణమ్మ ఇక లేరన్న విషయం ఉప్పెనలా వ్యాపించడంతో ఎస్.అన్నవరంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తుని మండలం ఎస్.అన్నవరంలోని మంత్రి నివాసంలో శుక్రవారం సత్యనారాయణమ్మ గుండెపోటుకు గురయ్యారు. హుటాహుటిన తుని ప్ర భుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్టు ప్రకటించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులతో పాటు అభిమానులు కన్నీటి పర్యంతమయ్యారు. మాతృమూర్తి ఇక లేరన్న సమాచారం తెలుసుకున్న మంత్రి రాజా విజయవాడ నుంచి రోడ్డు మార్గంలో ఇంటికి చేరుకుని బోరున విలపించారు. చిన్ననాటి నుంచి తన తల్లి ఎంతో అల్లారుముద్దుగా తనను చూసుకుందని, తన కోసం నిత్యం పూజలు చేసే తల్లి నిర్జీవంగా కనపించడం షాక్‌కు గురి చేసిందని విషాదహృదయంతో రాజా చెప్పడంతో అందరూ కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయంలోకి అడుగు పెట్టిన నాటి నుంచి మంత్రి వరకు ఎదగడానికి ఆమె ఆశీస్సులే శ్రీరామరక్షగా నిలిచాయన్నారు. అంతిమ యాత్రలో మాతృమూర్తి భౌతిక కాయాన్ని కైలాస భూమి వరకు మోసి అశ్రు నయనాలతో వీడ్కోలు పలికారు. తుని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, ఎంపీపీలు బొప్పన రాము, లగుడు శ్రీను, వైఎస్సార్ సీపీ తుని పట్టణ, మండల అధ్యక్షులు రేలంగి రమణాగౌడ్, పోతల రమణ, తుని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కుసుమంచి సుబ్బరాయులు, గాంధీ సత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పోలిశెట్టి సోమరాజు, లోవదేవస్థానం మాజీ చైర్మన్లు లాలం బాబ్జి, బొంగు ఉమారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ కొయ్యా మురళీ తదితరులు నివాళులర్పించారు. సత్యనారాయణమ్మ మృతికి సంతాపంగా శనివారం తుని మార్కెట్‌కు, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు.



సత్యనారాయణమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న జనవాహిని

సాక్షి క్లాసిఫైడ్స్

11, 12 తేదీల్లో జాబ్‌మేళా

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ జిల్లాల పరిధిలోని 40 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఈ నెల 11, 12 తేదీల్లో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్టు ఉన్నత విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ తెలిపారు. స్థానిక ఆర్ట్స్ కళాశాలలో జరిగే ఈ జాబ్‌మేళాకు సంబంధించి దిశా నిర్దేశం చేసేందుకు ఆయన శుక్రవారం కళాశాలకు వచ్చారు. ఆయన మాట్లాడుతూ డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. ఈ మేళా 17 రంగాలకు చెందిన స్కిల్ సెక్టార్ కౌన్సిల్స్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. దీనిద్వారా 3 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. దీనిపై ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్లేస్‌మెంట్ అధికారులు నూరు శాతం విద్యార్థులు ఉద్యోగాలు పొందేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉన్నత విద్యా కమిషనర్ ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ అనిల్, సుధాకర్, 40 కళాశాలల ప్లేస్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

ఇండో నేపాల్ అండర్ -14 బాడ్మింటన్ పోటీలలో ప్రతిభ



ఎం.సుజల



ఎం.రియాన్



నిఖిల్ వర్మ

మలికిపురం: ఇటీవల నేపాల్‌లో జరిగిన ఇండో నేపాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సఖినేటిపల్లికి చెందిన ఇద్దరు విద్యార్థులు బంగారు పతకాలను సాధించారు. మలికిపురం శ్రీ రామా బాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న సఖినేటిపల్లికి చెందిన ఎం.సుజల (8వ తరగతి), ఎం.రియాన్ (7వ తరగతి) ఇంటర్నేషనల్ సిరీస్‌లో బంగారు పతకాలను సాధించారు. ఇదే పోటీలలో అండర్-12 విభాగంలో పాల్గొన్న దెందుకూరి నిఖిల్ వర్మ కూడా గోల్డ్ మెడల్ సాధించాడు. విద్యార్థులను శుక్రవారం మలికిపురంలో అకాడమీ చైర్మన్ దెందుకూరి రాంబాబు రాజు అభినందించారు.

(VIIIవ పేజీ తరువాయి...)

1381	46	[illegible]	7-42	9	[illegible]	ఖాళీ స్థలం	5	8	రోడ్డు	[illegible]
1382	46	[illegible]		10	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1383	46	[illegible]		11	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1384	46	[illegible]		12	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1385	46	[illegible]		13	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1386	46	[illegible]		14	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1387	46	[illegible]		15	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1388	46	[illegible]		16	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1389	46	[illegible]		17	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1390	46	[illegible]		18	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1391	46	[illegible]		19	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1392	46	[illegible]		20	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1393	46	[illegible]		21	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1394	46	[illegible]			[illegible]			[illegible]	[illegible]	[illegible]
1395	46	[illegible]		22	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1396	46	[illegible]		23	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1397	46	[illegible]		24	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1398	46	[illegible]		25	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1399	46	[illegible]		26	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1400	46	[illegible]		27	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1401	46	[illegible]		28	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1402	46	[illegible]		29	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1403	46	[illegible]		30	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1404	46	[illegible]		31	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1405	46	[illegible]		32	[illegible]			[illegible]	[illegible]	[illegible]
1406	46	[illegible]		33	[illegible]			[illegible]	[illegible]	[illegible]

(మిగతా XIII వ పేజీలో...)

(XIIవ పేజీ తరువాయి...)

1	2	3	4	5	6	7	8	9	10	11
1407	45	[illegible]	6-112	1	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1408	45	[illegible]	0-113	2	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1409	45	[illegible]	0-114	3	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1410	45	[illegible]	0-117	4	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1411	45	[illegible]	0-119	5	[illegible]	[illegible]	4	[illegible]	[illegible]	[illegible]
1412	45	[illegible]	3-35/1	6	[illegible]	[illegible]	[illegible]	[illegible]	7	[illegible]
1413	45	[illegible]	7-8	7	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1414	45	[illegible]	7-7		[illegible]					
1415	45	[illegible]	7-9		[illegible]					
1416	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1417	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1418	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1419	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1420	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1421	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1422	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1423	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1424	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1425	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1426	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1427	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1428	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1429	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1430	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1431	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1432	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1433	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1434	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1435	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1436	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1437	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1438	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1439	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1440	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1441	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1442	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1443	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1444	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1445	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1446	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1447	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1448	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1449	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1450	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1451	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1452	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1453	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1454	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1455	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1456	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1457	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1458	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1459	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1460	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1461	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1462	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1463	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1464	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1465	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1466	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1467	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1468	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1469	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1470	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1471	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1472	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1473	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1474	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1475	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1476	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1477	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1478	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1479	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1480	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1481	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1482	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1483	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1484	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1485	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1486	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1487	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1488	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1489	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1490	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1491	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1492	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1493	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1494	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1495	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1496	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1497	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1498	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1499	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1500	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1501	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1502	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1503	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1504	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1505	[illegible]	[illegible]	6-115	08	[illegible]	[illegible]	[illegible]	62	[illegible]	[illegible]
1506	[illegible]	[illegible]	6-115	08	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1507	74	[illegible]	4-65	131	[illegible]	కొత్త	[illegible]	[illegible]	కొత్త	[illegible]
1508	75	[illegible]	[illegible]	1	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

సం/- ఎస్.సరళ వందనం, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

చిరస్మరణీయుడు వంగపండు

- సినీ దర్శకుడు ఆర్.నారాయణమూర్తి..
- బీచ్‌రోడ్డులో వంగపండు వర్ధంతి సభ నిర్వహణ



వంగపండు విగ్రహం వద్ద నివాళులర్పించిన నారాయణమూర్తి తదితరులు

ఎంవీపీకాలనీ (విశాఖ తూర్పు): తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయుడిగా వంగపండు ప్రసాదరావు నిలిచిపోతారని సినీ దర్శకుడు, నటుడు ఆర్.నారాయణమూర్తి అన్నారు. జానపద కళాకారుడు వంగపండు ప్రసాదరావు 3వ వర్ధంతిని బీచ్‌రోడ్డులోని ఆయన విగ్రహం వద్ద కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్.నారాయణమూర్తి ఉత్తరాంధ్ర కళాకారులతో కలిసి వంగపండు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగపండు దశాబ్దాల తన సాహిత్య ప్రస్థానంలో బడుగు బలహీనవర్గాల ఆశలు, ఆవేదన, ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచారన్నారు. వంగపండు కుమార్తె, వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగం చైర్‌పర్సన్ వంగపండు ఉషా, కుమారుడు దుస్సంత్ మాట్లాడుతూ బీచ్‌రోడ్డులో వంగపండు విగ్రహం ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైటర్స్ అకాడమీ చైర్మన్ రమణమూర్తి, వెలమ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నెక్కల నాయుడుబాబు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన కళాకారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్రం పెత్తనం సహించరానిది: విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం పెత్తనం సహించరానిదని ఆర్.నారాయణమూర్తి అన్నారు. స్టీల్‌ప్లాంట్ అమ్మకం నిర్ణయంపై ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ తెలుగువారి హక్కు అంటూ ఆనాడు ఉత్తరాంధ్రతో పాటు తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించారని గుర్తు చేశారు. అనంతరం ఆయన స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ''విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్రమేంటి.. దాని పెత్తనమేంటిరో, కేంద్రమేంటి.. దాని పోకడేంటిరో'' అంటూ పాడిన పాట అక్కడి వారిలో ఉద్యమ స్ఫూర్తిని మరింత రగిల్చింది.

గత ప్రభుత్వం కన్నా తక్కువగా అప్పులు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఓ వర్గం మీడియా, ప్రతిపక్షాలు అసత్యాల ప్రచారం: మంత్రి బుగ్గన



విజయనగరంలో మీడియాతో మంత్రి బుగ్గన, చిత్రంలో మంత్రి బొత్స, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల తదితరులు

సాక్షి ప్రతినిధి, విజయనగరం/శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): రాష్ట్ర ప్రభుత్వం రోజూ అప్పులు చేస్తున్నట్టుగా మీడియాలో ఓ వర్గం, ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వం కన్నా తక్కువగానే తమ ప్రభుత్వం అప్పులు చేసిందని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రయోజనాల సాధనకు, రాష్ట్రంలో జరిగే మంచి కార్యక్రమాలకు ప్రతిపక్షాలు, మీడియా సహకరించాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక శాఖ నిధులు రూ.14.30 కోట్లతో విజయనగరంలో నిర్మించిన డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కాంప్లెక్స్‌ను శుక్రవారం ఆయన.. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియాతో బుగ్గన మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సాధించలేని ఎన్నో విభజన హామీలను కేంద్ర ప్రభుత్వంతో పోరాడి సీఎం జగన్ నేతృత్వంలో సాధించామని చెప్పారు. దీన్ని కూడా ప్రతిపక్షాలు సహించలేకపోతున్నాయన్నారు. రెండేళ్ల పాటు కోవిడ్ కష్టాలు వచ్చినా గత ప్రభుత్వ హయాంలో కన్నా తక్కువగానే అప్పులు చేసినట్టు తెలిపారు. తీసుకున్న అప్పుల శాతం కూడా గత ప్రభుత్వం కంటే తక్కువగా ఉందన్నారు. అభివృద్ధి కోసం అన్ని రాష్ట్రాలు అప్పులు చేయడం సహజమన్నారు. గత నాలుగేళ్లలో ఎన్నడూ లేని రీతిలో కేంద్రం నుంచి పెద్ద ఎత్తున రాష్ట్రానికి జాతీయ రహదారుల ప్రాజెక్టులు మంజూరయ్యాయని, ఇది సీఎం జగన్ ప్రభుత్వ ఘనతగా చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలకు, కట్టడాలకు ఒకే విధమైన శాశ్వత, ప్రామాణికమైన డిజైన్లు ఉండాలనే ప్రభుత్వ ఇంజినీరింగ్ విభాగాలకు అనుబంధంగా ఏపీ స్టేట్ ఆర్కిటెక్చర్ బోర్డును ఏర్పాటు చేసినట్టు బుగ్గన చెప్పారు. రాష్ట్రంలో రూ.200 కోట్లతో 50 సబ్ ట్రెజరీ భవనాలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే 30 భవనాలు పూర్తయ్యాయని, వీటి కోసం ఇప్పటికే రూ.35 కోట్లు ఖర్చు చేసినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, కంబాల జోగులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను శాసన సభాపతి తమ్మినేని సీతారాం, మంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మానకృష్ణదాస్ తదితరులతో కలిసి బుగ్గన పరిశీలించారు.

అవయవ మార్పిడికి 56 వేల మంది వెయిటింగ్

- కిడ్నీల కోసం అత్యధికంగా 39,826 మంది ఎదురుచూపు
- కాలేయ మార్పిడికి 13,430 మంది వెయిటింగ్
- అవయవాల దానం కోసం వయసు పరిమితి, రిజిస్ట్రేషన్ ఫీజు తొలగింపు
- పార్లమెంట్‌లో వెల్లడించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ




సాక్షి, అమరావతి: దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అవయవాల మార్పిడి కోసం గత ఏడాది వరకు 56,852 మంది వెయిటింగ్‌లో ఉన్నారని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ శుక్రవారం పార్లమెంట్‌లో వెల్లడించింది. అలాగే గతేడాది 16,041 మందికి అవయవాల మార్పిడి చేసినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది. జాతీయ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ద్వారా అవయవాల వారీగా రోగులను జాతీయ రిజిస్ట్రీలో నమోదు చేస్తున్నట్లు తెలిపింది. మరణించిన దాతల నుంచి అవయవాలు స్వీకరించేందుకు రోగుల నమోదు రుసుము వసూలును నిలుపుదల చేసినట్లు చెప్పింది. గతంలో 65 సంవత్సరాల్లోపు వ్యక్తుల నుంచి మాత్రమే అవయవ దానాలకు అనుమతి ఉండేదని, ఇప్పుడు వయసుతో నిమిత్తం లేకుండా మరణించిన ఏ వయసు వ్యక్తి అయినా అవయవదానం చేయడానికి అనుమతించామని తెలిపింది. ఈ విధానపరమైన నిర్ణయాలను అమలు చేయాల్సిందిగా రాష్ట్రాలకు సమాచారం పంపించినట్లు వెల్లడించింది. అవయవ మార్పిడిని ప్రోత్సహించడానికి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సమావేశం నిర్వహించామని, ఒక దేశం ఒకే విధానం అమలు చేయాల్సిందిగా సూచించినట్లు పేర్కొంది. వెయిటింగ్‌లో ప్రాధాన్యతను నిర్ణయించడం కోసం ప్రారంభ నమోదును పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపింది. కేంద్ర ప్రభుత్వం జాతీయ అవయవ మార్పిడి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, దేశ వ్యాప్తంగా అవయవ దానం, మార్పిడిని ప్రోత్సహించడానికి మూడంచెల వ్యవస్థను ఏర్పాటు చేశామని వెల్లడించింది. ఐదు ప్రాంతీయ అవయవాల మార్పిడి సంస్థలను, అలాగే ఆంధ్రప్రదేశ్‌తో సహా 20 రాష్ట్రాల్లో అవయవ మార్పిడి సంస్థలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. అత్యధికంగా కిడ్నీల కోసం, తరువాత కాలేయాల కోసం రోగులు ఎదురు చూస్తున్నట్లు వివరించింది.

గతేడాది వరకు అవయవాల మార్పిడికి వెయిటింగ్‌లో ఉన్న రోగులు, అవయవ మార్పిడి చేసిన వారి సంఖ్య ఇలా..

అవయవం	వెయిటింగ్	అవయవ మార్పిడి పూర్తి
మూత్రపిండం	39,826	11,705
కాలేయం	13,430	3,920
గుండె	2,048	243
ఊపిరితిత్తులు	1,320	144
క్లోమ గ్రంథి	181	26
ప్రేగు	57	3

ప్రభుత్వ సూచనల మేరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేపట్టిన సంస్కరణలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. మూడేళ్లుగా పీజీ కోర్సులకు డిమాండ్ పెరుగుతోంది. ఆర్ట్స్, సైన్స్ కోర్సుల్లో సీట్లు పూర్తిస్థాయిలో భర్తీ అవుతున్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా సైన్స్ కోర్సుల్లో సీట్లను సైతం పెంచి ప్రవేశాలు కల్పిస్తున్నారు. వర్సిటీలో పెద్దఎత్తున క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు దీటుగా ఆర్ట్స్, సైన్స్ విద్యార్థులు కూడా భారీ వేతనాలతో ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు. దీంతో యూనివర్సిటీలో అడ్మిషన్లు గణనీయంగా పెరుగుతున్నాయి. ఏయూలో పీజీ చదివేందుకు విదేశీ విద్యార్థులు సైతం ఆసక్తి చూపుతున్నారు. - ఏయూ క్యాంపస్



పీజీ కోర్సులకు ఫుల్ డిమాండ్

- మూడేళ్లుగా ఏయూలో సీట్లన్నీ భర్తీ.. డిమాండ్ గల విభాగాల్లో సీట్ల పెంపు
- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులు
- ఆర్ట్స్ విద్యార్థులకు సైతం రూ.లక్షల్లో వేతనాలు
- ఏయూలో ఉన్నత విద్యకు విదేశీ విద్యార్థులు సైతం ఆసక్తి



సైన్స్ కోర్సుల్లో సీట్ల పెంపు...: ఏయూలో సైన్స్ కోర్సులకు భారీ డిమాండ్ ఉంది. సైన్స్ కళాశాల పరిధిలో 30 కోర్సులు నిర్వహిస్తున్నారు. వీటిలో ఉపాధి అవకాశాలు, డిమాండ్ అధికంగా ఉన్న స్టాటిస్టిక్స్ విభాగంలో 40, బోటనీలో 40, బయోటెక్నాలజీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ కోర్సుల్లో 20 చొప్పున, అనలిటికల్ కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ 15, జువాలజీ, ఫిజికల్ కెమిస్ట్రీ, మెరైన్ బయోటెక్నాలజీ, ఇనార్గానిక్ కెమిస్ట్రీ, ఫుడ్-న్యూట్రీషన్-డైటిక్స్‌లో 10 సీట్లు చొప్పున పెంచారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా గత ఏడాది మల్టీ ఎంట్రీ, మల్టీ ఎగ్జిట్ విధానంలో ఐదేళ్ల కాలవ్యవధి కలిగిన ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సును ప్రారంభించారు. కొన్ని సబ్జెక్టుల సిలబస్‌లోనూ మార్పులు చేశారు. మేధోహక్కులు (ఐపీఆర్) వంటి సబ్జెక్టులు కూడా జోడించారు. అధునాతన ప్రయోగశాలలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఫలితంగా సైన్స్ కళాశాలలో 82 శాతానికి పైగా విద్యార్థులు ఉపాధి అవకాశాలు సాధిస్తున్నారు. ముఖ్యంగా కెమిస్ట్రీ విద్యార్థులు నూరుశాతం ఉద్యోగాలు పొందుతున్నారు.

ఆర్ట్స్ కోర్సులకూ ఆదరణ: మూడేళ్లుగా ఆర్ట్స్ కోర్సులకు ఆదరణ పెరుగుతోంది. చరిత్ర, అర్థశాస్త్రం, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి కోర్సుల్లో పూర్తిస్థాయిలో సీట్లు భర్తీ అవుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు సైతం మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. ఇటీవల ముగిసిన విద్యా సంవత్సరంలో యూనివర్సిటీలోని ఎంబీఏ విద్యార్థికి అత్యధికంగా రూ.16 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం లభించింది. లైబ్రరీ సైన్స్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, ఎడ్యుకేషన్ వంటి విభాగాల విద్యార్థులకు సైతం రూ.3 లక్షల నుంచి రూ.13 లక్షల వరకు వార్షిక వేతనాలతో మంచి ఉపాధి అవకాశాలు లభించాయి.

డిమాండ్‌కు అనుగుణంగా సీట్ల పెంపు



సైన్స్ కోర్సుల్లో డిమాండ్‌కు అనుగుణంగా సీట్లు పెంచుతున్నాం. బోధనతోపాటు ఉపాధి కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. ప్రతి విద్యార్థికి కెరీర్ గైడెన్స్ ఇస్తున్నాం. ఇండస్ట్రీ కనెక్టివిటీ, ఇంటర్న్‌షిప్‌లకు అవకాశం కల్పిస్తున్నాం. తద్వారా మంచి ఉపాధి అవకాశాలను పొందుతున్నారు. నూతన కోర్సులను ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్నాం. – ఆచార్య కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల, ఏయూ

ఆర్ట్స్ విద్యార్థులకు భారీ వేతనాలు



కళాశాల నుంచి వెళ్లే సమయానికి విద్యార్థి చేతిలో ప్లేస్‌మెంట్ లెటర్ ఉండాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. రెండేళ్లుగా ఆర్ట్స్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్ పెరిగాయి. గరిష్టంగా రూ.13 లక్షల వేతనాలతో ఉద్యోగాలు లభిస్తున్నాయి. వందలాది మంది విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సైతం ఎంపికవుతున్నారు.
– ఆచార్య ఎ.నరసింహారావు, ప్రిన్సిపాల్, ఆర్ట్స్, కామర్స్ కళాశాల, ఏయూ

'చెవిచిల్లు పెట్టే నీ గురక...చిందరవందర అయింది నా పడక' అని నిద్రలో గురక పెట్టే వాళ్లపైన చుట్టుపక్కలవాళ్లు గింజుకుంటారు. అయితే నిద్రలో గురకపెట్టేవారికి అంతకు మించిన సమస్యలే ఎదురవుతాయని హెచ్చరిస్తున్నాయి అధ్యయనాలు. ఎవరైనా మంచం మీద ఇలా వాలి అలా గుర్రుపెట్టారంటే హాయిగా నిద్రపోతున్నారనుకుంటాం. అయితే గురకపెడుతూ నిద్రపోవడం హాయిగా భావించడం సరికాదని, దానిని తీవ్రమైన ఆరోగ్య సమస్యగా భావించాలని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. గురక తెచ్చిపెట్టే సమస్యలపై మన దేశంలో అవగాహన అత్యల్ప స్థాయిలో ఉందని వారంటున్నారు



గురక హాయి కాదు... హాని

(సాక్షి, హైదరాబాద్)



ఇటీవల చేసిన రెస్మెడ్-2023 గ్లోబల్ స్లీప్ సర్వేలో 58 శాతం మంది భారతీయులు గురకను మంచి నిద్రకు చిహ్నంగా భావిస్తున్నట్టు తేలడం నిద్ర ఆరోగ్యంపై వారి అవగాహన లేమిని తేల్చింది. 2022తో పోలిస్తే 2023లో మన వాళ్ల నిద్ర నాణ్యత 22 శాతం క్షీణించినా సర్వేలో పాల్గొన్నవారిలో 85 శాతం మంది తమ నిద్ర నాణ్యత బాగుందన్నారని సర్వే వెల్లడించింది. మూడ్ మార్పులు, పగటి నిద్ర, ఏకాగ్రత లోపం ఉన్న 20 శాతం మంది మాత్రమే వైద్యుడ్ని సంప్రదించాలని నిర్ణయించుకున్నారని తేల్చింది.

గురక.. అనారోగ్య కారణమే...

అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ మెడికల్ జర్నల్ 'న్యూరాలజీ ఆన్‌లైన్' సంచికలో ప్రచురించిన అధ్యయనం ప్రకారం..గురక పెట్టే వారికి స్ట్రోక్ వచ్చే అవకాశం 91 శాతం ఎక్కువ. అంతేకాదు గురకపెట్టేవారిలో దాదాపు 20–25 శాతం మంది గురక.. తద్వారా అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా (ఒఎస్ఎ)తో బాధపడుతూ ఉండవచ్చునని మరో అధ్యయనం తేల్చింది. గురకపెట్టే వారిలో ప్రతి నాల్గవ వ్యక్తి స్లీప్ అప్నియా రోగి అని వైద్యులు అంటున్నారు.

బాధితులు పెరుగుతున్నారు...

గురక–స్లీప్ అప్నియాతో బాధపడుతున్న చాలా మందికి దాని తీవ్రమైన పరిణామాల గురించి తెలియదని ఛాతీ, శ్వాసకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ సందీప్ అంటున్నారు. '40 శాతం మంది వ్యక్తులు గురక పెట్టినట్లయితే, వారిలో 10 శాతం మందికి స్లీప్ అప్నియా ఉన్నట్టే' అని దేశంలో తొలి స్లీప్ ల్యాబ్ ప్రారంభించిన డాక్టర్ జేసీ సూరి అన్నారు. తాను స్లీప్ ల్యాబ్ ప్రారంభించినప్పుడు నెలకు నలుగురైదుగురు రోగులు మాత్రమే వచ్చేవారని, ఇప్పుడు ఆ సంఖ్య గణనీయంగా పెరిగిందని అందులో మధ్య వయస్కులు, వృద్ధుల సంఖ్య దాదాపు 15–20 శాతంగా ఉందన్నారు. 'స్లీప్ అప్నియా ద్వారా రక్తపోటు, గుండె జబ్బుల ప్రమాదం కూడా ఉందని అంటున్నారు.

స్లీప్ అప్నియా లక్షణాలివే..

నిద్రలో కండరాలు సడలించడం వల్ల శ్వాసనాళాలు కుంచించుకు పోతాయి. ఫలితంగా ఆక్సిజన్ అందక అది నాణ్యమైన శ్వాసక్రియకు, నిద్రకు తీవ్రమైన అంతరాయం కలిగించే పరిస్థితే స్లీప్ అప్నియా. గురక ముదిరి స్లీప్ అప్నియాకు దారి తీస్తుంది. సాధారణంగా ఊబకాయం ఉన్న వారిలో ఇది కనిపిస్తుంది. మెడ చుట్టుకొలత తగినంత లేకపోవడం, ఎగువవైపునకు గాలి వెళ్లే మార్గం ఇరుకుగా మారడం స్లీప్ అప్నియాకు దోహదం చేస్తుంది. ఉదాహరణకు, పిల్లలలో టాన్సిల్స్ లేదా అడినాయిడ్స్ కూడా స్లీప్ అప్నియాకు కారణం కావచ్చు. స్లీప్ అప్నియా ముదురుతున్న దశలో వ్యక్తి సురక్షితంగా డ్రైవింగ్ చేసే సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుంది. పగటిపూట అధికంగా నిద్రపోవడం ఏకాగ్రత లోపాలకు దారితీస్తుంది. 'స్లీప్ అప్నియా చికిత్సలో భాగంగా బరువు తగ్గడం, ధూమపానం మానేయడం, ఆల్కహాల్ బాగా తగ్గించడం, తీరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం తప్పనిసరి. ఈ వ్యాధి తీవ్రమైతే రోగులకు మాస్క్ ద్వారా గాలిని అందించే వైద్య పరికరం, కొన్ని సందర్భాల్లో, అడ్డంకిని సరిచేయడానికి శస్త్రచికిత్స కూడా అవసరం కావచ్చు.

పిల్లలకు మరింత చేటు...

తీవ్రమైన గురకతో బాధపడుతున్న పిల్లలలో పగలు నిద్రమత్తు కారణంగా తరగతి గదిలో చురుకుదనం, శ్రద్ధ లోపిస్తాయి. చిరుతిళ్లు అధికంగా తినడం, చిరాకు, తరచుగా అలసట ఉంటాయి. గురక, నోటితో శ్వాస తీసుకోవడం, రాత్రి పూట చెమట పట్టడం వంటివి పిల్లల్లో గమనిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుని సంప్రదించాలి. కొన్ని సార్లు జెనటిక్స్‌తో పాటు ఎలర్జీలు కూడా పిల్లల శ్వాస కోస మార్గాలకు అడ్డంకులు ఏర్పరుస్తాయి.
-ఆర్.దీప్తి, చీఫ్ పీడియాట్రిషియన్, అమోర్ హాస్పిటల్స్



బాల్యంలోనే...

నగరానికి చెందిన ఏఐజీ ఆసుపత్రి ఇటీవలి అధ్యయనం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 30 నుంచి 40 శాతం మంది పిల్లలు గురక, నిద్రలేమితో బాధపడుతున్నారు. చిన్నారుల్లో గురకకు చికిత్స చేయకపోతే మానసిక వికాసం, మేధో సామర్థ్యాలు దెబ్బతింటాయని, శారీరక చురుకుదనంపై కూడా ప్రభావం చూపుతుందని, దీర్ఘకాలిక అనారోగ్యానికి దారి తీయవచ్చునని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గురక లక్షణాలున్న కేసుల్లో దాదాపు 70 శాతం మంది పిల్లలకు స్లీప్ అప్నియా ఉన్నట్టు, 15 నుంచి 20 శాతం మంది పాఠశాల పిల్లలు ఊబకాయంతో ఉన్నారని వీరిలో అత్యధికులు గురకతో బాధపడేవారేనని ఏఐజీ అధ్యయనంలో తేలింది, నిద్ర పోకుండా పిల్లలు ఎక్కువ గంటలు మేల్కొని ఉండటం అధిక చురుకుదనం (హైపర్ యాక్టివ్‌నెస్) లక్షణంగా తల్లిదండ్రుల భావిస్తే అది అపోహ మాత్రమేనని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

ఆదిరెడ్డి అప్పారావుకు సుప్రీంకోర్టు నోటీసులు

సాక్షి, న్యూఢిల్లీ: జగజ్జనని చిట్‌ఫండ్ కేసులో ఆ సంస్థ ఎండీ ఆదిరెడ్డి అప్పారావుకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అప్పారావుకు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం విచారించింది. బెయిల్ విషయాల్లో సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు రాదని, చిట్‌ఫండ్ విషయం కావడంతో వచ్చామని ఏపీ ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి తెలిపారు. వివరాలు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నామని చెప్పారు. ప్రతివాది ఆదిరెడ్డి అప్పారావుకు నోటీసులు జారీ చేస్తూ నాలుగు వారాల్లో కౌంటరు దాఖలు చేయాలని ధర్మాసనం పేర్కొంది.

బీసీ నేత అప్పలరాజు అదృశ్యం



గోపాలపట్నం (విశాఖ పశ్చిమ): భారతీయ యాదవ మహాసభ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నమ్మి అప్పలరాజు యాదవ్ గురువారం సాయంత్రం నుంచి కనిపించడం లేదు. ఆయన సాయంత్రం 8 గంటల సమయంలో ఎన్ఏడీలో ఉన్న తన కార్యాలయానికి స్కూటీపై వచ్చారు. కార్యాలయం వద్ద స్కూటీని పార్క్ చేసి హెల్మెట్ లోపల ఉంచి తాళాలు వేసి నడుచుకుంటూ బయటకు వెళ్లిపోయారు. గురువారం రాత్రి సుమారు 11 గంటల వరకు ఫోన్ ఆన్‌లో ఉంది. ఆ తరువాత నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంది. కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. సింహాద్రినగర్‌లో భార్య, కుమారుడు, కుమార్తెతో కలిసి ఉంటున్నారు. ఎయిర్‌పోర్టు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్థానిక వార్తలు

ఇద్దరికి ఎస్పీలుగా పదోన్నతి



ఎన్.రజని



పిట్టా సోమశేఖర్

రాజమహేంద్రవరం రూరల్: జిల్లాలో ఏఎస్పీలుగా పనిచేస్తున్న ఇద్దరికి ఎస్పీ(నాన్ కేడర్)లుగా పదోన్నతి లభించింది. ఏఎస్పీ (లాఅండ్ఆర్డర్) ఎన్.రజని, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ (ఏఎస్పీ) పిట్టా సోమశేఖర్‌లకు నాన్ కేడర్ ఎస్పీలుగా పదోన్నతి కల్పించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ హరీష్‌కుమార్ గుప్తా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



పొట్టిలంకలో ఇంటింటా సర్వే చేయిస్తున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే చిట్టిబాబు తదితరులు

అయినవిల్లి: వరద బాధితులకు సక్రమంగా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం, నిత్యావసరాల సరఫరాపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఇంటింటా సర్వే నిర్వహించారు. శుక్రవారం మండలంలోని పొట్టిలంకలో ఇంటింటా సర్వే చేశారు. జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా, స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ సోమ, మంగళవారాల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఉండవచ్చన్నారు. వరద బాధితులకు సక్రమంగా ఉచిత బియ్యం, నిత్యావసరాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి త్వరలో వరద బాధిత ప్రాంతాలైన కొండుకుదురులంక పర్యటించనున్నారన్నారు. ఈ షెడ్యూల్ విడుదల కావాల్సి ఉందన్నారు. సీఎం హెలీకాప్టర్ దిగేందుకు కొండుకుదురులోని ఓఎన్‌జీసీ వద్ద హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. సీఎం పర్యటన నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నట్టు ఆయన తెలిపారు. వరద వల్ల రోగాలు ప్రబలకుండా వ్యక్తిగత శుభ్రత పాటించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్, జేసీ నూపుర్ అజయ్, కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పీడీ ఎస్.మధుసూదన్ తదితరులు ఉన్నారు.

ఆ భూముల్లో పరిశ్రమల జాడ ఏదీ

- నిరుపయోగంగా పంట భూములు
- పట్టని ఏపీఐఐసీ అధికారులు
- ఇళ్ల స్థలాలుగా ఇచ్చినా ప్రయోజనకరం



సామర్లకోట-పెద్దాపురం ఏడీబీ రోడ్డు మార్జిన్‌లో నిరుపయోగంగా ఉన్న పంట భూములు



పరిశ్రమలు ఏర్పాటు చేయవలసిన భూములలో మొక్కల పెంపకం

సామర్లకోట: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయనే ఆశతో అనేక మంది రైతులు తమ పంట భూములను ఏపీఐఐసీకి ఇచ్చారు. ఏపీఐఐసీ నుంచి భూములు తీసుకున్న కొన్ని సంస్థలు ఏళ్లు గడుస్తున్నా పరిశ్రమల స్థాపన ఊసెత్తడం లేదు. ఏపీఐఐసీ నిబంధనల ప్రకారం పరిశ్రమల స్థాపనకు భూములు కేటాయించిన తరువాత ఎస్సీ, ఎస్టీలు రెండేళ్ల వ్యవధిలో, ఇతర సామాజిక వర్గాల వారు ఏడాదిలో యూనిట్లు ఏర్పాటు చేయాలి. కానీ సామర్లకోట–పెద్దాపురం ఏడీబీ రోడ్డులో పరిశ్రమలకు 1995లో భూములు కేటాయించినా ఇప్పటి వరకు ఎటువంటి పరిశ్రమలు ఏర్పాటు చేయలేదు. ఇటువంటి భూములను స్వాధీనం చేసుకునే హక్కు, అధికారం ఏపీఐఐసీ అధికారులకు ఉంది. కానీ వీరు స్వాధీనానికి చొరవ తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

గుర్తించినా చర్యలేవీ..
సామర్లకోట–పెద్దాపురం ఏడీబీ రోడ్డులో 731 ఎకరాల 17 సెంట్ల భూమిని 1995లో డీసీఎల్ పాలిస్టర్ కంపెనీకి కేటాయించారు. తర్వాత ఆ భూమిని 2005లో రిలయన్స్ ఇండస్ట్రీస్ కొనుగోలు చేసింది. అప్పటి నుంచి ఆ స్థలంలో ఎలాంటి పరిశ్రమ ఏర్పాటు చేయలేదు. ఇందులోని 385 ఎకరాలల్లో వివిధ రకాల మొక్కలు వేసి భూమిని అభివృద్ధి చేస్తున్నామని అధికారులను నమ్మిస్తున్నారు. భూములలోకి ఎవరూ ప్రవేశించకుండా కంచే ఏర్పాటు చేశారు.

ఏపీఐఐసీ పారిశ్రామికవాడలలో కేటాయించి ఇప్పటివరకు పరిశ్రమలు స్థాపించని వారు పెద్దాపురం మండల పరిధిలో 10 మంది, రంపచోడవరం మండలంలో ఐదుగురిని అధికారులు గుర్తించారు. కానీ వారిపై ఎటువంటి చర్యలు మాత్రం తీసుకోలేదు.

భూములు నిరుపయోగం



నియోజకవర్గ పరిధిలో డీసీఎల్ పాలిస్టర్ కంపెనీకి కేటాయించడంతో ఉపాధి అవకాశాలు వస్తాయని ఆనందించాం. ఇప్పటి వరకు ఆ భూములలో పంటలూ లేక పరిశ్రమలు రాక నిరుపయోగంగా ఉన్నాయి. వీటిపై అధికారులు చర్యలు తీసుకొని స్వాధీనం చేసుకోవాలి. ఈ భూములను ఇళ్ల స్థలాలకు కేటాయిస్తే ఆ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది. ఏడీబీ రోడ్డులోని పరిశ్రమలలో పనిచేసే అనేక మంది ఉద్యోగులు, కార్మికులు దూర ప్రాంతాల నుంచి రోజూ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.
– పుట్టా సోమన్నచౌదరి, ఉమ్మడి జిల్లా ఎత్తిపోతల సంక్షేమ సంఘ అధ్యక్షుడు, మత్రిపూడి

కలెక్టర్‌ను కోరతాం



నియోజకవర్గంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించవలసి ఉంది. భూములు లభించడం కష్టంగా ఉంది. సామర్లకోట–పెద్దాపురం ఏడీబీ రోడ్డులోని ఖాళీగా ఉన్న ఏపీఐఐసీకి భూములను స్వాధీనం చేసుకొవాలని కలెక్టరు దృష్టికి తీసుకు వెళతాం. సామర్లకోటకు చెందిన ఐదు వార్డుల ప్రజలకు వేట్లపాలెంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో వారు ఇబ్బంది పడుతున్నారు. ఏడీబీ రోడ్డు మార్జిన్‌లోని ఈ భూములు వారికి అనువుగా ఉంటాయి. పెద్దాపురం–సామర్లకోట మున్సిపల్ ప్రజల ఇళ్ల సమస్య తీరుతుంది.
– దవులూరి దొరబాబు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, సామర్లకోట

రేపు మెగా వైద్యశిబిరం, జాబ్‌మేళా : జక్కంపూడి



జక్కంపూడి రాజా, ఎమ్మెల్యే

సీతానగరం: దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు జయంతి సందర్భంగా జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్యశిబిరం, మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలిపారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ సీతానగరంలోని జీవీకే కన్వెన్షన్ హాల్లో ఉదయం 9 నుంచి జాబ్ మేళా, సీతానగరం ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో వైద్యశిబిరం జరుగుతాయన్నారు. జాబ్‌మేళాకు టెక్ మహీంద్ర, ఐసీఐసీఐ, డెక్కన్, ఇసుజీ, అపోలో, డిక్సన్, హిందూష్, రాపిడో, స్టార్ హెల్త్, డిజిలోన్స్, డెల్టా, ముత్తూట్ ఫైనాన్స్, ఆదిత్య బిర్లా క్యాపిటల్ తదితర 25 కంపెనీల ప్రతినిధులు హాజరై, తమ సంస్థల్లో సుమారు 1,382 ఉద్యోగాలను భర్తీ చేస్తారన్నారు. టెన్త్, ఇంటర్మీడియెట్, డిగ్రీ, పీజీ, ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ చదివిన 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల నిరుద్యోగులు అర్హులన్నారు. జాబ్‌మేళా వివరాల కోసం 77993 76111, 82974 00666 నంబర్లను సంప్రదించాలన్నారు. ఆసక్తి గలవారు తమ బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ జిరాక్స్‌లతో హాజరవ్వాలన్నారు. ముందుగా https://vikasajobs.com/seetanagar-jobmela 2023.phpలో తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. అలాగే సీతానగరం ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో డెల్టా హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించే వైద్యశిబిరంలో 40 మంది ప్రముఖ వైద్యులు సేవలందిస్తారన్నారు.

మంత్రి రాజాకు మాతృ వియోగం



అంతిమ యాత్రలో పాడె మోస్తున్న మంత్రి రాజా



మంత్రి రాజా తల్లి సత్యనారాయణమ్మ (ఫైల్)

తుని: రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా మాతృమూర్తి సత్యనారాయణమ్మ (66)గుండె పోటుతో తుది శ్వాస విడిచారు. కాకినాడ జిల్లా తుని మండలం ఎస్.అన్నవరంలోని నివాసంలో శుక్రవారం ఉదయం గుండెపోటు రావడంతో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ స్వప్న, పలువురు వైద్యులు ఆమెను పరీక్షించారు. అప్పటికే సత్యనారాయణమ్మ మృతి చెందినట్లు ధ్రువీకరించారు. దీంతో ఆమె భౌతికకాయాన్ని ఇంటికి తరలించారు. మాజీ మంత్రి పేర్ని నాని, ఎంపీ వంగా గీత పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తుని నియోజకవర్గంతో పాటు పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు తరలివచ్చారు. సాయంత్రం ఎస్.అన్నవరం కైలాస భూమిలో సత్యనారాయణమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. కుమారుడు మంత్రి రాజా, కోడలు లక్ష్మీ చైతన్య, మనవళ్లు, మనవరాళ్లు, కుటుంబ సభ్యులు ఆమెకు నివాళులు అర్పించారు. తుని, తొండంగి, కోటనందూరు మండలాలు, పట్టణానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు నివాళులు అర్పించి మంత్రి రాజాకు ధైర్యం చెప్పారు.

ఆధునిక మార్పులపై అవగాహన



ఫొటో ట్రేడ్ ఫెయిర్ ప్రారంభిస్తున్న మంత్రి వనిత

రాజానగరం: ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీలో వస్తున్న ఆధునిక వరవడులను అవగాహన చేసుకునేందుకు వృత్తిలో రాణించాలని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత సూచించారు. దివాన్‌చెరువులోని ఎస్‌వీపీసీ కన్వెన్షన్ హాలులో మూడు రోజులపాటు జరిగే గోదావరి ఫొటో ట్రేడ్ ఫెయిర్‌ను రుడా చైర్మన్ షర్మిలారెడ్డి, జీఎస్ఎల్ చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరావులతో కలిసి శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఫొటో ట్రేడ్ ఫెయిర్‌లో 150 స్టాల్స్ ఏర్పాటు చేశారు. జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకు చెందిన వారు తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు ఆసక్తిని కనబర్చడం విశేషమని అసోసియేషన్ అధ్యక్షుడు పోసిన రవీంద్ర అన్నారు. ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీలలో వస్తున్న ఆధునిక ఉత్పత్తులను ఎప్పటికప్పుడు ఇక్కడి వారికి తెలియజేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అవినాష్, జిల్లా నాయకులు అల్లు బాబీ,, కోన శ్రీను, రావు అండ్ రావు, ఫణికుమార్, శ్రీనివాస్, లాజరు, ముసిన బాబూరావు, సిరి శ్రీనివాస్, లీలా వాసు, ఆశా రాంబాబు, వానపల్లి బాబీ, మార్ని లక్ష్మణరావు,తదితరులు పాల్గొన్నారు.

21 కేజీల గంజాయి స్వాధీనం

ధవళేశ్వరం: గంజాయి రవాణా చేస్తున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని 21.40కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ధవళేశ్వరం పోలీసులు తెలిపారు. చెరుకూరి లేవుట్ సమీపంలో గంజాయి రవాణా చేస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేశారు. గంజాయిని కలిగి ఉన్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని 21.40 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసును ధవళేశ్వరం సీఐ కె మంగాదేవి ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.

ఈ-కేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలి

ఆత్రేయపురం: ప్రభుత్వం ద్వారా వివిధ పథకాల్లో లబ్ధి పొందిన లబ్ధిదారుల ఈ-కేవైసీ నూరు శాతం పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లను ఎంపీడీఓ నాతిబుజ్జి ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించి వివిధ అంశాలపై సమీక్షించారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, మండల పరిషత్ పర్యవేక్షకులు సురేంద్రరెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.